## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 124.

# అందుచేత దేవుని యొక్క సర్వాంగ కవచము ధరించండి

## (Therfore put on the whole armour of God)

ఎఫేసీ 6:10-20, అందుచేతను మీరు ఆపద్దినమునందు వానిని ఎదిరించుటకును, సమస్తము నెరవేర్చిన వారై విలువబడుటకును శక్తిమంతులగునట్లు, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనండి".

ఇప్పుడు, మీకు తెలుసా, మనము యుద్ధముల వెంబడి యుద్ధములు, యుద్ధ వార్తలను కలిగియున్నాము? మరియు భూమి నిలిచియున్నటైతే, మనము ఎంతో విస్తారమైన యుద్ధములను కలిగియుంటాము. అయితే ఈ ప్రపంచ మంతటిలో అక్కడ నిజముగా రెండు శక్తులు మాత్రమేయున్నాయని, మీరు గ్రహించారా? దేశములన్నిటి మధ్యలో భేధములు, మరియు ఒకరి మధ్య ఒకరికి భేధములు, మరియు సమస్తమూ రెండు శక్తులతో పైకి లేస్తాయి. అక్కడ రెండు శక్తులు మాత్రమేయున్నాయి, మరియు రెండు రాజ్యములు మాత్రమే యున్నాయి. రెండు శక్తులు, మరియు రెండు రాజ్యములు. మిగిలిన వన్నియూ చిన్న అల్పమైనవి. ఆరెండు ఏదో శక్తితో ముడివేయబడియుంటాయి. మరియు ఆ శక్తులు ఒకటి దేవుని శక్తి శక్తులులో మరియు సాతాను శక్తి. ప్రతి యుద్ధము, ప్రతి ఆక్రమము, దారి వెంబడి వచ్చుసమస్తమూ, అది దేవుని యొక్క శక్తి చేతగాని లేక సాతాను శక్తి చేతగాని నియంత్రణ చేయబడుచున్నది. కారణము అక్కడ యున్నవి రెండు శక్తులే. అది జీవము యొక్క శక్తి మరియు మరణము యొక్క శక్తి. ఇప్పుడు ఆరెండు శక్తులై యున్నాయి.

సాతాను, అతనిశక్తి వాడు కలిగియున్నది వంకరగా చేయబడిన దేవుని శక్తి, అది నిజమైన శక్తికాదు. అది సాతాను కలిగియున్న సమస్తమూ, వంకరగా చేయబడిన దేవుని శక్తియే. మరణమనగా జీవమును వంకరగా చేయుటయే. ఒక అబద్ధమనగా తప్పుగా సత్యము చెప్పుటయే.

ఈ దినము మనము ఇక్కడ కూర్చొని యున్నాము, వాటిలో ఒక శక్తి మనలను నియంత్రణ చేస్తుంది. కాబట్టి దుష్టుని బయటకు వెళ్ళగొడదాము. ఆకాశములలోని నక్షత్రముల వలె మనస్థానమును తీసుకొందాము.

కాబట్టి ఒక సైన్యము, మొదటగా, ఒక యుద్ధమునకు సిద్ధపడుచున్నప్పుడు, మొదటగా అక్కడ కొందరు నిర్ణయించబడిన సైనికులు యుండాలి. వారు తప్పక యుద్ధము చేయుటకు వస్త్రములు ధరించాలి. వారు తప్పక యుద్ధము చేయుటకు తర్ఫీదు ఇవ్వడబడవలెను. ఎన్నడైనా పోరాడవలసిన అతిగొప్ప పోరాటము, ఇప్పుడు కార్యరూపములో వెళ్ళు. టకు సిద్ధముగా యున్నది. దానిని నేను నమ్ముచున్నాను. దేవుడు తన సైనికులను ఎన్నుకొనుచున్నాడని నేను నమ్ముతాను. ఆయన వారికి వస్త్రములు ధరింపచేస్తూ. తర్ఫీదు ఇచ్చుచున్నాడని నేను నమ్ముచున్నాను. ఇప్పుడు యుద్ధ సముఖము, ప్రారంభించబడుటకు సిద్ధముగా ఉంచబడియున్నది.

మిఖాయేలు ఆయన దూతలు లూసిఫర్ తో అతని దూతలతో వ్యతిరేకముగా పోరాడినపుడు ఎన్నడైన ఈ గొప్ప మొదటి యుద్ధము పరలోకములో ఆరంభమైనది. కాబట్టి, పాపము భూమిమీద ఆరంభము కాలేదు, అది పరలోకములో ఆరంభమైనది. (యెహె 28:11-17; యెషయ 14:12-15).

తరువాత అది పరలోకమునుండి పడద్రోయబడినది. పరలోకము నుండి భూమి మీదకు త్రోయబడి, మానవాళిపైపడినది. అప్పుడు దూతల యుద్ధము మానవాళి యుద్ధముగా మారినది. దేవుడు తనకొరకు సృజించుకొన్న దానిని, దేవుని యొక్క సృష్టిని పాడుచేయుటకు సాతాను వచ్చాడు. ఆయన కలిగియున్న దానిని పాడుచేయుటకు సాతాను వచ్చాడు. దానిని నాశనము చేయటయే వాడి ఉద్దేశ్యమై యున్నది. తరువాత యుద్ధము భూమి మీద, మనతో ప్రారంభమైనది. అప్పటినుండి తీవ్రమగుచున్నది. (రోమా 7:12-25; గలతీ. 5:17).

ఎఫెసీ 6:10-20, “తురకు ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి ఆయన యందు బలవంతులై యుండుడి. మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతుల గునట్లు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతోకాదు, (రక్తమాంసములతో కాదు తె॥త॥ దారుడు). కత్తులతో కోసుకొనుట, తుపాకిగుళ్ళతో కాల్చుకొనుట కాదు, చూడండి అది కాదు....” కాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంభంధులను లోకనాధులతోను పోరాడుచున్నాము....

"అంధకార సంభంధులగు లోకనాధులు", లోకమును ఎవరు ఏలుచున్నారు? దయ్యము, నిశ్చయముగా ఈకొనసాగుచున్న కార్యములన్నియూ ఏమిటి? ఈ చుట్టూ, ఈ ప్రభుత్వముల చుట్టూ కొనసాగుచున్న భక్తి హీనమైన కార్యములేమిటి? అదంతా దయ్యమై యున్నది. బైబిలు ఆ రీతిగా చెప్పింది. రీతిగా చెప్పింది. దయ్యము అమెరికా సంయుక్త రాష్ట్రాలను నియంత్రణ చేయుచున్నది. దయ్యము జర్మనీ దేశమును నియంత్రణ చేయుచున్నది. ప్రపంచములోని ప్రతి దేశమును దయ్యము నియంత్రణ చేయున్నది. దేవుడు తన రాజ్యమును స్థాపించు వరకు ఎన్నడైనాయున్న ప్రతిరాజ్యము, ఎన్నడైన ఉండబోవు ప్రతి రాజ్యము దయ్యముచేత పాలించబడుచున్నది (మత్తయి 4:8-11).

ఇప్పుడు దానిలో యున్న ప్రతి ఒక్కరూ దయ్యము అని నాభావము కాదు. అక్కడ ప్రభుత్వ కార్యాలయములలో దైవభక్తి గల మనుషులున్నారు. "...ప్రస్తుత అంధకార సంభందులగు లోకనాధులతోను."

ఇప్పుడు వినండి, ఇప్పుడు సైనికులైన మీరందరూ పూర్తిగా తీసుకోండి. (దానిలో ఒక భాగము కాదు).. దేవుడిచ్చు సర్వాంగ కవచము, ఆపద్దినమందు వాడిని ఎదిరించునట్లు...ఆ దిన మందే మనము జీవించుచున్నాము....సమస్తమును నెరవేర్చిన వారై నిలువబడుటకును". నిలువబడుటకు.... ఆమెన్.

"అది మీకు అర్ధమైనదా? నిలబడుటకు, నీవు చేయగలిగినదంతయూ చేసి, అప్పుడు నిలబడండి. కదలవద్దు.." అందుచేత మీ నడుములు కట్టుకొని యుండుడి.... దీనిని వినండి, ఇక్కడ వినండి, ఇది ఏమిటి, "మీ నడుములు". అది మీ యొక్క మధ్య భాగము, ఇక్కడ చూడండి. సత్యమను దట్టీ కట్టుకొనుడి...." సత్యమనగా ఏమిటి? దేవుని వాక్యము (యోహాను 17:17).

అది నిజము. "నీ వాక్యము సత్యమైయున్నది". మంచిది. "...నీతియను మైమరువు తొడుగు కొని..." సత్యమనగా ఏమిటి? దేవుని యొక్క వాక్యము (యోహాను 17:17). అది నిజము. "నీవాక్యము సత్యము" మంచిది. "మరియు మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొనుడి. అదే మనగా, "ఏది సరియో దానిని చేయుము" దేవుని వాక్యమును మీలో కలిగియున్నారు. సరియైన దానిని చేస్తూ "సత్యమను దట్టి పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధ మనస్సును జోడు తొడుగుకొని;

“ఏ సమయములోనైనా, ఏ స్థలానికైనా, ఎక్కడికైనా, పాదములకు సువార్త వలవైన సిద్ధమనస్సను జోడు తొడుగుకొని వెళ్ళుము. చూడండి? మరియు చూడండి, ఇవన్నియు గాక, వాటన్నిటికి పైగా, విశ్వాసమను చాలు పట్టుకొనుడి.....” అదే అగ్ని బాణములను గుద్దివేస్తుంది, చూడండి, “విశ్వాసమను చాలు”

“....దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతుల వుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును తీసుకొనుడి.... ఇక్కడయున్న మనస్సు, శిరస్సు; అది శిరస్సును కప్పుతుంది.

“దేవుని వాక్యమను ఆత్మఖడ్గము:”

ఈ శిరస్త్రాణమును నీవు ఎలా విడుస్తావు, అది ఏమిచేస్తుంది? అది ఒక భద్రత, శిరస్త్రాణము దేనితో తయరుచేయబడుతుంది? ఇత్తడి, ఇత్తడిని నీవు కనీసము పదును చేయలేవు. గట్టిది, ఇనుము కంటె బహుగట్టిది. ఒక ఇత్తడి శిరస్త్రాణము, రక్షణ, దీని జ్ఞానమును ఎరిగినవారమై, “నా స్వస్థత దేవుని యొద్దనుండి వస్తుంది. నా రక్షణ దేవుని యొద్దనుండి వస్తుంది. నా అనుభవము దేవుని వాక్యముతో సరిపోతుంది, సంఘములు ఉద్దేశ్యము కాదు, కాని వాక్యము!” ఆమెన్. అక్కడే నీవున్నావు. భద్రతతో కప్పబడింది. రక్షణయను శిరస్త్రాణము, విడుదల.

దానిని తీసుకొని, అప్పుడు ముందుకు కొనసాగండి. ఓ, ఇప్పుడు, ఇప్పుడు అదే మనము తప్పక చేయవలసియున్నది. సాతాను సైన్యము.... ఇప్పుడు గమనించండి. సాతాను యొక్క సైన్యము వ్యాధులను తెస్తుంది. సాతాను అదేయై యున్నాడు. వాడు ఒక నాశనకారి. సాతాను, సాతాను రాజ్యమంతయూ, రోగము, మరణము, దుఃఖము, నిరుత్సాహములు మరియు చింత, అవన్నీ సాతానువే. దేవుడు ఇక్కడ, జీవము, విశ్వాసము, సంతోషము, సమాధానమై యున్నాడు.

ఇప్పుడు, ఆ రెండు గొప్పశక్తులు తిన్నగా ఇప్పుడు ఏకముగా వచ్చుచున్నవి. అవి యుద్ధము చేయుచున్నవి. ఇప్పుడు ఈ కట్టడములో అవి యుద్ధము చేయుచున్నవి. అవి.

రోజు రోజు ప్రతి శక్తితో నీతో యుద్ధము చేయుచున్నవి. దేవుని ద్వారా, ఆమెన్, సువార్తతో, నీ నడుము చుట్టూ వాక్య సత్యముతో, నీవు భద్రపర్చబడి యున్నావు

(ఎఫెసీ 1:13-14) మహిమ! భోధ కుడా, అది అదేమై యున్నది; రక్షణ శిరస్త్రాణము; విశ్వాసమను డాలు; మరియు నీ చేతితో ఊపుచున్న ఖడ్గము! "సాతానా, నీతో తలపడుటకు నేను వచ్చుచున్నాను. నీవు సైన్సు పేరున నన్ను కలుసుకొనుచున్నావు. నాగరికత పేరున నీవు నన్ను కలుసుకొనుచున్నావు. సంస్థ పేరున నీవు నన్ను కలుసుకొనుచున్నావు. నీవు నన్ను ఇది, అది, మరొక దాని పేరున నన్ను కలుసుకొను చున్నావు. కానీ నేను నిన్ను ఇశ్రాయేలు ప్రభువైన దేవుని నామమున నేను నీమీదికి వచ్చుచున్నాను; నేను నీ వెనుకబడుచున్నాను. వదిలిపెట్టు!" కనీసము మరణము సహితము అక్కడ నిలబడలేదు. దాని గుండా రంధ్రమును నరుకుము. అది సత్యము.

సాతాను యొక్క సైన్యము రోగములను తెస్తుంది, మరియు దేవుని యొక్క సైన్యము వాటిని బయటకు వెళ్ళగొట్టుటకు అజ్ఞాపించడడ్డారు. ఆమెన్, నీవు అక్కడే యున్నావు. ప్రతిసారి సాతాను నీమీద ఏదైనా విసిరినప్పుడు, దేవుని సైన్యము వాడిని బయటకు వెళ్ళగొట్టవలసి యున్నది. ఆమెన్. బయటకు వెళ్ళగొట్టుము!

ఆ ఉపాయమునే దేవుడు వాడియున్నాడు. దేవుని యొక్క వాక్యమును అనుమానించుటకు, సాతాను నాశనము చేయు సైన్యమును వాడి యున్నాడు. విభాయెలు కలిగి యున్న రాజ్యము కంటె, వాడికొరకు ఒక మంచి రాజ్యమును నియమించుకొని యున్నాడు. మరియు దేవుడు వాడిని బయటకు పడద్రోశాడు.

దేవుని యొక్క పద్ధతి చెడును బయటకు పడద్రోయుటయే తర్కమును క్రిందికి పడ వేయుము. చింతను క్రిందపడవేయుము. రోగములను క్రిందపడవేయుము. ఆమెన్. నీవు ప్రతి దయ్యమును నీ పాదముల క్రిందకలిగి, పునరుద్ధానము చెందిన వాడవై, నీవు దానికి పైగా యుండి, పరలోకపు స్థలములతో క్రీస్తుతో కూర్చొండి యున్నావు. వాడు తన తలను అక్కడ

యుంచుటకు ప్రారంభిస్తే, ఏమిటి.... నీకు తెలుసా, నీవు మృతిచెంది యున్నావు. నీ జీవము దాచబడియున్నది. (కొలస్సీ 1:4), ఏమి చనిపోయింది? నీవు నీ యొక్క జ్ఞానేంద్రియములకు చనిపోయావు. నీ మనస్సాక్షికి నీవు చనిపోయి యున్నావు. నీ సొంత మానవచిత్తము చెపుతుంది, "నేను దానిని ఊహిస్తాను... నీ తర్కకమునకు చనిపోయియున్నావు. కార్యములన్నిటికి చనిపోయియున్నావు. యేసుక్రీస్తు

నామములో నీవు సమాధి చేయబడియున్నావు, మరియు ఆయనతో తిరిగిలేచి యున్నావు (రోమా 6:1-13). మరియూ ఆయన ఎక్కడ యుంటాడో నీవును అక్కడే యుంటావు. ఆ సందేహపడు వారిలో ఒకరు పరలోకము వెళ్ళినపుడు ఏమిజరిగింది? దేవుడు వాడిని బయటకు తన్నివేశాడు. క్రీస్తులో తిరిగి లేచిన సైనికులతో ఆయన ఏమి చెప్పాడు? "దయ్యము వారిలోనికి వచ్చినపుడు, వాడిని బయటకు తన్ని వేయుము? వాడిని బయటకు పడద్రోయుము". యేసు తన సైన్యమునకు ఆజ్ఞాపించి నపుడు, భూదిగంతముల వరకు అని ఆజ్ఞ ఇచ్చాడు, "సర్వలోకమునకు వెళ్ళి, సర్వ సృవకి సువార్తను ప్రకటించుడి".

(మార్కు 16:15-18). (1) క్రైస్తవుని యొక్క సంపూర్ణమైన సర్వాంగ కవచము సహజాతీతమైనది. అక్కడ సహజమైనది ఏదియులేదు. నీవు దేవుని ఋజువు చేయగలిగినట్లైతే, అప్పుడు విశ్వాసము యొక్క అవసరతలేదు. "దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడని నమ్మవలెను గదా" (హెబ్రీ 11:6). అది విశ్వాసము ద్వారా, క్రైస్తవుని యొక్క సంపూర్ణమైన సర్వాంగ కవచము, విశ్వాసమైయున్నది.

క్రైస్తవుడు తాను చూడని వాటిని చూస్తాడు (2 కొరింథీ 4:18). ఇప్పుడు మనము క్రైస్తవ్యము యొక్క సర్వాంగ కవచమును తీసుకొని, అది సహజాతీతమైనదేమో చూద్దాము: ప్రేమ, సంతోషము, సమాధానము, విశ్వాసము, దీర్ఘశాంతము, సాత్వికము, దయాళుత్వము, సహనము, సమస్తమూ సహజాతీతమైనదే. ప్రేమ! "మీరు మందులషాపు లోనికి వెళ్ళి ఒక పావలా విలువగల ప్రేమనునాకు కొనండి. అది నాకు అవసరము". చూడండి? నీవు దానిని చేయలేవు. "ఒక డాలరు విలువగల ప్రేమను నాకు కొనండి" నీవు దానిని చేయలేవు. చూడండి? సమస్తమూ సహజాతీతమైనదే. ఆయన సంఘము సహజాతీతమైనది. అది ఒక సంస్థకాదు. దాని యొక్క సామాన్య విధానములో, అది పరిశుద్ధాత్మ ద్వారా స్త్రీ పురుషులు దానిలోనికి జన్మించియున్న ఒక సహజాతీతమైన శరీరమైన్నది. ఎ (కొరింథీ 12:13) (2)

జీవము, విశ్వాసము, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాశు త్వము, సాత్వికము, సహనము, సైన్సు దానిని తాకలేదు. అక్కడ అది ఒక్కటి మాత్రమే నిజమైనది. నిలిచియుంటుంది. క్రైస్తవుని యొక్క పూర్తి సర్వాంగ

కవచము, అదృశ్యమైన దానిని చూచుటయే. అయితే జ్ఞానేంద్రియములు వాటిని ప్రకటించవు. కాని అవి అక్కడ యున్నాయి. ఆ కారణమును బట్టియే దానిని నమ్ముటకు విశ్వాసమును అది తీసుకొంటుంది. మరియు విశ్వాసము అక్కడ యున్నదని ప్రకటించిన దానిని అది ఉత్పత్తి చేస్తుంది. దైవిక స్వస్థత ఏమిటో అవి ఋజువు చేయలేవు, కాని అక్కడ దైవిక స్వస్థత యున్నదని వాటికి తెలుసు. పాపము నుండి ఏది. రక్షిస్తుందో అవి ఋజువు చేయలేవు, కాని పాపమునుండి ప్రజలు రక్షించ బడ్డారని వాటికి తెలుసు, కాబట్టి అది శాస్త్రీయముగా ఋజువు చేయబడలేదు, కాని దేవుని యొక్క మార్గములో శాస్త్రీయముగా దానివైపు చూసినట్లే, (3)

నీవు నీ యొక్క కన్నులతో చూస్తావు. నిజానికి నీ హృదయముతో చూస్తావు. సొంతం దారుడు. చూడండి? నీవు దేని వైపుయైనా చూసి, "నేను దానిని చూచుట లేదు", అని అంటావు. దాని భావము నీవు దానిని గ్రహించుటలేదని. (4)

"క్రైస్తవుడు ఎల్లప్పుడు తాను చూడని వాటి వైపు చూస్తాడు, ఏలయనగా అతడు ఒక వాగ్దానము వైపు చూస్తున్నాడు. (5)

నీయొక్క భౌతికమైన నేత్రముతో చూడని వాటిని, మనము చూస్తాము. (6)

ఓ, క్రైస్తవ స్నేహితుడా, దేవుని యొక్క సర్వాంగకవచమును ధరించుము. ఏదో నీవు నిలబడియున్న ఏదో చిన్న ఆలోచనతో లేక ఒక సిద్ధాంతముతో, నీవు వెనుక నిలబడవద్దు. మన ప్రభువు చేసియున్నట్లుగా, నీవు శత్రువుకు వ్యతిరేకముగా పోరాడుటకు వెళ్ళినపుడు, దేవుని యొక్క సర్వాంగ కవచమును ధరించుము. ఒక అత్యంత బలహీనమైన వ్యక్తి, సాతానును వాక్యముతో ఎలా జయించగలదో, ఆయన దానిని చూపించియున్నాడు. ఆయన శక్తులను ఎ కలిగియుండెను. ఆయన కేవలము వాక్యమును తీసుకొని దానితో వాడిని జయించెను. "అది ఈలాగు వ్రాయబడి యున్నది". కాబట్టి దేవుని యొక్క వాక్యము ద్వారా ఆయన సాతానునే జయించాడు. (మత్తయి 4:1-11) (7)

మన కవచము యేసుక్రీస్తు యైయున్నాడు. అవునండి. దానిని చూసినపుడు, దయ్యములు బ్రేకులన్నీ జారిపోతాయి. దేవుని యొక్క సర్వాంగకవచమును అవి చూసినపుడు, పరిశుద్ధాత్మ యొక్క నిజమైన బాప్తిస్మము, అది తిన్నగా దేవుని యొక్క

సింహాసనము నుండి వచ్చుచున్నది. ఆయన పునరుద్ధానము యొక్క సంపూర్ణసర్వాంగ కవచముతో కప్పబడింది.... ఆమెన్.

ఓ క్రైస్తవులారా, దేవుని యొక్క సర్వాంగ కవచమును బిగిద్దాము. ఆయనను ఎలా సేవించాలో, ఆయనను ఎలా ప్రేమించాలో, ఆ గొప్ప సమయము కొరకు ఎలాకనిపెట్టాలో, మనము ఎరిగియున్న సమస్తమూ చేద్దాము. (9) దేవుని యొక్క సర్వాంగకవచము లోనికివస్తుంది. జ్ఞానయుక్తమైన నేత్రము ఏమాత్రము

చూడలేని దాచబడిన ఆత్మ సంభంధమైన దేవుని శక్తి (కొరింధీ 4:7-10). “నీవు దానిని చూడగలుగుచున్నావా?”, అని యేసు ఎన్నడూ చెప్పలేదు. ఆయన అన్నాడు. “నీవు దానిని నమ్ముచున్నావా?” ఆమెన్. (10)

అది వాక్యమై యున్నట్లైతే, అది అలాగు యుంటుంది. ప్రతిచోట అనుకరణలు యున్నవని మనకు తెలుసు. అది నిజము. అది ఒక యుద్ధమై యున్నది. నీ శత్రువును నీవు తప్పక గుర్తించవలసియున్నది, మరియు నీ యొక్క సర్వాంగ కవచమును నీవు తప్పక తెలుసుకొన వలసియున్నది. కవచము వాక్యమై యున్నది. నీ శత్రువు దానికి వ్యతిరేకముగా ఏదో దానితో వాదిస్తాడు.

ఒక్క సోదరుడా, దేవుని యొక్క సర్వాంగ కవచము పరిశుద్ధాత్మ బాప్తిస్మమై దాని వెనుక యున్నది. ఎవరైనను పరిశుద్ధాత్మను కలిగియున్నామని చెప్పుచూ, దీనిలోని మాటను కాదనట్లైతే, అప్పుడు అది పరిశుద్ధాత్మ కాదు. పరిశుద్ధాత్ముడు ఈ బైబిలును వ్రాసియున్నాడు, మరియు ఆయన అన్నాడు. ఎవడైనను దీనితో ఏదైనను కలిపిన యెడల లేక దీనిలోనుండి ఏదైనను తీసివేసిన యెడల, జీవ వృక్షములో అతనికి పాలు లేకుండా చేయును” (ప్రకటన 22:18-19). పరిశుద్ధాత్ముడు వాక్యమును మాత్రమే గుర్తిస్తాడు. ఏలయనగా అది ఆయన వాక్యమై యున్నది, మరియు ఆయన తన మాటనుండి వెనకకు వెళ్ళడు. ఆయన తన మాటను నిలబెట్టుకొంటాడు. ఆమెన్. (11)

హవ్వ ఎన్ని విషయములను వినవలసి వచ్చింది? ఒక్కటి. అప్పుడే ఆమె అక్కడే నిరాయుధురాలయ్యింది (ఆది 3:1-7). దయ్యము ఏమి చేసింది? తిన్నగా ఆమె యొక్క మనస్సులోనికి, ఆమె యొక్క ఆత్మలోనికి తుడుచుకొంటూ వెళ్ళిపోయింది, మరియు అక్కడ ఆమె వంకరగా చేయబడింది. అది నిజమేనా? దేవుని వాక్యమును

అనుమానించగానే, లక్షణము. లోనే ఆమె నిరాయుధురాలయ్యింది. మంచిది. ఇక్కడ వాడి ఎత్తుగడలను మనము చూస్తాము..

ఇప్పుడు, యుద్ధము వ్యూహములో యుంచబడుటకు ముందు, వారు మొదట యుద్ధములో ఎక్కడ పోరాడాలో, ఎక్కడ యుద్ధములో పోరాడాలో, ఒక తలపడే, ఒక నిర్ణీతమైన స్థలమును వారు ఎన్నుకొంటారు. మొదటి ప్రపంచ యుద్ధకాలములో, అది ఎలా యుంచబడినదనగా, ఎవ్వరికి చెందని భూభాగములో వారు యుద్ధము చేశారు. వారు తప్పక ఒక స్థలమును ఎన్నుకొనవలసియుండెను. మరియు దీనిలో, అక్కడ ఎవ్వరికి చెందని ఒక ఉమ్మడి స్థలమున్నది, ఆస్థలములో వారు పోరాడారు.

ఆ యుద్ధభూములు మనసులో ప్రారంభమవుతాయి. అక్కడే యుద్ధము ప్రారంభమవుతుంది. మానవుని మనస్సు యుద్ధభూమిగా ఎన్నుకొనబడింది, అక్కడే అది ప్రారంభమవుతుంది, ఏలయనగా మనస్సునుండే (తల) తీర్మానములు చేయబడతాయి. తీర్మానము మనస్సులో (తల) చేయబడతాయి. అక్కడే సాతానుడు నిన్ను ఎదుర్కొంటాడు.

అందుచేత, మానవుని యొక్క హృదయము దేవుని వాక్యమును అనుమానించునట్లుగా, ఆప్రాముఖ్యమైన భాగమునొద్దే సాతానుడు ప్రారంభించాడు. దేవుడు ఆ ముఖ్యభాగమునొద్ద తన వాక్యమును ఉంచుట ప్రారంభించాడు. అక్కడే నీవున్నావు. అదే దానిని చేస్తుంది. ఇప్పుడు, అక్కడే యుద్ధము ప్రారంభమవుతుంది. తిన్నగా నీ మనస్సులో, నీవు......

ఇప్పుడు గుర్తుంచుకో, అది క్రైస్తవ శాస్త్రముకాదు, ఇప్పుడు, దీనిపై మనసును ఉంచుట, అది కలిగియుండలేదు.... మనస్సు జీవమును అంగీకరిస్తుంది. అదే దేవుని యొక్క వాక్యము (యోహాను 6:63). మరియు అక్కడ జీవమును తెస్తుంది. కాని, దేవుని వాక్యము, నీ తలంపు యొక్క కాలువగుండా లోనికి తేబడింది. చూడండి? క్రైస్తవ శాస్త్రము దానిని తయారు చేయునట్లుగా, దానిపై మనస్సును యుంచుట కాదు. కాదు. అది అది కాదు.

కాని, నీమనస్సు దానిని అంగీకరించి, దానిని పట్టుకొంటుంది. నీమనస్సు దేని చేత నియంత్రణ చేయబడుతుంది? నీ ఆత్మ నీజత్మ వాక్యమును పట్టుకొంటుంది,

మరియు అన్నే దానిలో జీవమును కలిగి యున్నది. అది నీలోనికి జీవమును తెస్తుంది. ఓ సోదరుడా? అని సంభవించినపుడు, అకాలువ గుండా జీవము నీలోనికి వచ్చినపుడు, దేవుని వాక్యము నీలో ప్రత్యక్ష పర్చబడుతుంది. "మీరు నాయందును, నామాటలు మీయందును నిలిచియుండిన యెడల, మీకు ఏది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగహించబడును" (యోహాను 15.7)

తరువాత అది దానిని ఏమి చేస్తుంది? హృదయము మధ్యలో నుండి, అది అత్యయై యున్నది. అక్కడ నుండి ప్రతి కాలువగుండా సరఫరా ముందుకు వెళు తుంది. ఇప్పుడు దాని ఇబ్బంది ఏమనగా, ఆ బయటయున్న దానిని అంగీకరించుటకు ప్రయత్నిస్తూ, మనము, ఎంతో అనుమానముతో నిలబడి యున్నాము. నీవు తప్పక దానిని ఆపవలసి యున్నది; మరియు కాలువగుండా క్రిందికి నిజమైన వాక్యముతో రావాలి, మరియు అప్పుడు, అది దానికై అది దానంతట అదే బయటకు వెళు తుంది. అది లోపట యున్నదై యున్నది. ఆదే, లోపట యున్నదే లెక్కించబడుతుంది.

ఇప్పుడు, నీవంటావు, "నేను దొంగిలించుట లేదు. నేను సారా త్రుగుట లేదు. నేను ఈ కార్యములను చేయుటలేదు". అది దానితో చేయునది ఏమియులేదు.

చూడండి, అది లోపటయున్నదైయున్నది. నీవు ఎంత మంచివాడవైనప్పటికి, నీవు ఎంత నీతిపరుడవైనప్పటికి, నీవు ఎంత సత్యవంతుడవైనప్పటికి లెక్కకాదు. ఆ విషయము అన్నియూ గౌరవింపదగినవి. "ఒకడు తిరిగి జన్మిస్తేనే కాని (యోహాను 3:3-5). చూడండి? లోపట ఏదో తప్పక సంభవించవలసియున్నది. నీవు అది చేయనట్లైతే, అది కల్పితమైనదిగా వుంటుంది. ఏలయనగా నీ హృదయాంతరంగములో నీవు దానిని ఎలాగైనా దానిని చేయాలని కోరుచున్నావు. అది కల్పితమైనదిగా యుండరాదు. అది తప్పక నిజమైనదిగా యుండవలసియున్నది.

లోనికి వచ్చు ద్వారము అక్కడ ఒక్కటి మాత్రమే యున్నది, మరియు తలంపుల ద్వారా, నీ ఆత్మ లోనికి అది వచ్చు మార్గము, స్వేచ్ఛాయుటమైన నైతిక భాద్యతయై యున్నది. "ఒక మనిషి హృదయములో తలంచినట్లుగానే అతడుయుంటాడు (సామెతలు 23:7). ఎవడైనను ఈ కొండను చూసి నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక, తాను చెప్పినది జరుగునని

నమ్మిన యెడల, వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను". (మార్కు 11:23). మీకు అర్ధమైనదా? అక్కడే నీవున్నావు. చూడండి? అక్కడే యుద్ధ భూములున్నాయి.

అది తప్పక మనస్సులో అంగీకరించబడవలసియున్నది. తరువాత హృదయములో నమ్మవలసియున్నది. అప్పుడు దేవుని యొక్క వాక్యము ఒక యధార్ధముగా మారుతుంది, అప్పుడు మనస్సు యొక్క మరియు శరీరము యొక్క జ్ఞానేంద్రియములు, పరిశుద్ధాత్మతో శుద్ధి చేయబడతాయి. అప్పుడు దేవుని యొక్క నీజ్ఞానేంద్రియము, దేవుని యొక్క నీ మనస్సాక్షి, దైవ సంభంధమైన సమస్తము, నీ ద్వారా ప్రవహిస్తుంది. అక్కడ ఎక్కడ ఒక్క అనుమానము లేదు. అక్కడ ఏదియు పైకిరాదు.

అయితే ఆ కాలువ ఖాళీ చేయబడి, శుద్ధిచేయబడినట్లైతే, మరియు పరిశు ద్ధాత్మతో లోపల నింపబడి యున్నట్లైతే, అది కనీసము మిసోజోన్స్ ఏమి చేసియున్నదో నీ జ్ఞాపకములోనికి రాదు. అది నీవు మరియు దేవుడై యున్నాను, ఏకముగా ఇంకెవ్వరూ లేరు, కాని మీరిద్దరే. అక్కడే నీవున్నావు. అక్కడే నీ యుద్ధమున్నది. ప్రారంభములోనే వాడిని చంపివేయుము. దారిలోనే వాడిని మృతుడుగా ఆపివేయుము. యుద్ధములో ఎంతకాలము జాప్యము చేస్తావు. దానిని తిన్నగా ఇప్పుడే ఆపివేయుము! నీవు ఆ జ్ఞాపకాలను మనస్సాక్షిని సమస్తమును, దానిని గూర్చి సమస్తమూ నీవు ఉంచు కొన్నట్లైతే, "మంచిది. నేను తప్పిపోతానేమో. నేను బాగుగా యుండలేనేమో". దానిని ఏమాత్రము నీవు చేయవద్దు.

సమస్తమును నీవు ప్రక్కకు విసిరివేయుము. కాలువను తెరచి ఇలా చెప్పుము. "దేవా, నీ వాక్యము శాశ్వతముగా సత్యమైయున్నది, మరియు అది నాకొరకైయున్నది. సంఘమంతాయూ తప్పిపోయినా, ప్రపంచమంతయూ తప్పిపోయినా, ఇంకనూ నేను తప్పిపోను, ఏలయనగా నేను నీ మాటను తీసుకొనుచున్నాను"..

మొదటగా నీవే కాలువను తెరువవలసి యున్నావు. నీవు సైనికుడైన, వాక్యమును తీసుకొని పరిశుద్ధాత్మను, యుద్ధభూమిలో ముందుంచాలి. ఆయన వాక్యమై యున్నాడు. ఆయన అక్కడ నిలబడతాడు, అప్పుడు దానిని అక్కడ ఏదియు అపలేదు. అక్కడ

ఏదియు లేదు. ప్రతి కాలువలన్నియూ ఖాళీచేయబడినాయి. ఒక పాత బాయిలర్ దాని పొగ గొట్టముతో సరిగ్గా అపివేయబడినట్లుగా యున్నదిబీ నీవు దానిలో నిప్పును వుంచినయెడల, అదిదానిని పేల్చి వేయును. పేలిపోయిన అనేక మంది క్రైస్తవులతో యున్న, ఇబ్బంది అదియే, దానికి కారణము. వారు కాలువలను బయటకు శుద్ధిచేయుట లేదు. అవి లోనికి క్రిందికి వెళ్ళుటలేదు. నీవు దానిని తప్పక శుద్ధి చేయవలసి యున్నది. మనస్సాక్షిని, జ్ఞాపకమును, తలంపులను, సమస్తమును ప్రక్కన యుంచవలసి యున్నది. మరియు అది లోపలనుండి, దేవుని యొక్క ఆ కల్తీ లేని. వాక్యముతో, అది సత్యమైయున్నదని, లోపలనుండి బయటకు రావలసియున్నది.

ఈవైపున పదివేల మంది చనిపోయినను, ఈ రోజు నేను నమ్ముతాను; ఆ వైపున పదివేల మంది చనిపోయినను నేను నమ్ముతాను; అది నాతో చేయనది ఏమియును లేదు. నేను 'ఒక వ్యక్తివైయున్నాను. నమ్ముదూయున్నది నేనే యైయున్నాను. నేనే దానిని నమ్మియున్నాను. అదిగో మనము వెనుకకు చూసినట్లైతే, మనము మన కాలువను తెరువగోరినట్లైతే, మనము తెరిచినట్లైతే, మనము చూస్తాము, దీనిని దానిని మరియు ఇది అది మనము కనుగొన్నప్పుడు, వారిలో వేలమంది సాక్ష్య మిచ్చుచున్నారు.

అయితే దయ్యము తిన్నగా తిరిగి లోనికి వచ్చుటకు ప్రయత్నము చేస్తాడు. చూడండి. వాడు ఏమాత్రమైనా అక్కడకు వచ్చినట్లైతే, తిన్నగా అక్కడే నీ సైన్యము నాటబడి యుండుట వాడుచూస్తాడు.

నీవు నీ యొక్క జ్ఞానేంద్రియములను కలిగియున్నట్లైతే, చూచుట, రుచిచూచుట, స్పర్శ, వాసన చూచుట, వినుట, అవి మంచివే, అయితే అవి వాక్యముతో సమ్మతించు వరకు వాటిని నమ్మవద్దు. అవి మంచివే కాని, అవి వాక్యముతో సమ్మతించక పోయినట్లైతే, నీవు వాటిమాట వినవద్దు, ఇప్పుడు ఊహలు, మనసాక్షి, జ్ఞాపకములు, తర్కములు, బావోద్రేకములు వాక్యముతో సమ్మతించకపోయినట్లైతే, దానిని వదిలించుకొనుము, దానికి దూరముగా వెళ్ళిపొమ్ము, అది సత్యము, నీ యొక్క జ్ఞాపకము, నీ ఊహలు, నీ మనసాక్షి, ఏదైనను లోపటయున్న దానితో సమ్మతించి నట్లైతే, అవి సరియే కాని నీయొక్క భావోద్రేకము వాక్యముతో సమ్మతించక పోయినట్లైతే, దానిని వదిలించుకొనుము.

అప్పుడు నీవు ఏమి కలిగియున్నావు? నీవు సూర్యకుటుంబమును కలిగి యున్నావు. హల్లెలూయ! అదే, దేవుడు నక్షత్రములను క్రమములోవుంచి ఇలా అన్నాడు, "నేను పిలుచు వరకు అక్కడ వ్రేలాడుచూ యుండండి!" అవి అక్కడ నిలిచి యుంటాయి. ఏదీ వాటిని కదిలించబోవుట లేదు. దేవుడు ఒక మనిషిని తన యొక్క చేతులలోనికి తీసుకొన్నప్పుడు, అతడు దేవునితో దాని వెనుక, ఆత్మతో నిలబడు వరకు దేవుడు అతని ఇంద్రియములను, మనస్సాక్షిని సమస్తమును శుద్ధిచేస్తాడు, ప్రపంచములోని ఒక్క దయ్యము అక్కడి దానిలో ఒక్క అనుమానమును ఉంచలేదు. (11)

గుర్తుంచుకో, మనము ఒక విహారయాత్ర లోలేము, కాని మనము ఒక యుద్ధ భూమిలో యున్నాము. వారు ఒక క్రైస్తవుడు కాగానే అనేక మంది ఇలా అనుకొంటారు. ఇక వారికి అవసరమైనదంతా శాశ్వితముగా పరిష్కారమైనదని, వారు క్రైస్తవులై యుండగా సమస్తమూ తేలికగా ఉండబోవుచున్నదని అనుకొంటారు. అది ఎన్నడూ నీతలలోనికి రానియ్యవద్దు. నేను ఒక క్రైస్తవుడనైనందుకు కారణమేమనగా పోరాడుటకు, విశ్వాససంభంధమైన మంచి పోరాటము పోరాడుటకు (2తిమోతి 4:7-81, యుద్ధ పంక్తులలోనికి వెళ్ళుటకు నీవు ఒక క్రైస్తవుడవై యున్నాను.

మనము క్రైస్తవ సైనికులము, మరియు మనము తప్పక తర్ఫీదు పొందవలసి యున్నాము పైకి తేబడవలసి యున్నాము, భద్రపర్చబడునట్లుగా ఎలా కట్టడివేయాలో, యుద్ధమును ఎలా పోరాడాలో, శత్రువు యొక్క ఎత్తుగడలను మనము ఎరుగవలసిన వారమై యున్నాము. (2కొరంథ 10:3-6). పరిశుద్ధాత్ముడు బయలు పర్చుచుండగా మాత్రమే, మనము దానిని చేయగలము. మనము యుద్ధమునకు వెళ్ళునప్పుడు, ఎవరో ఆలోచనలు, ఇతర దేశములు ఏమి చెపుతున్నాయో. దానిని తీసుకొనరాదు. కాని మనలను పరిశుద్ధాత్ముడు ఎలానడిపిస్తాడో, ఆయన యొక్క సొంత ఆలోచనలను మనము తీసుకోవాలి. ఆయన మనకు ఏ ఆలోచనలు ఇస్తాడో వాటిని, ఏలయనగా క్రైస్తవసైన్యమునకు ఆయన సర్వసైన్యాధిపతియై యున్నాడు. (12)

ఇప్పుడు నీవు క్రీస్తులో యున్న తరువాత, దాని భావము నీవు యుద్ధము నుండి స్వేచ్ఛగా యున్నావని కాదు. నీవు నిలబడు ప్రతి అంగుళపు భూభాగము

కొరకు నీవు ఇంకనూ నిలబడవలసియున్నది. కాబట్టి చూడండి, కానాను ఆగొప్ప పరలోకమునకు ప్రాతినిధ్యము వహించదు. ఏలయనగా అది యుద్ధములు, చంపుకొనుట, మరియు పోరాటములైయున్నది. కాని అది దీనికి ప్రాతినిధ్యము వహిస్తుంది; అది తప్పక ఒక పరిపూర్ణమైన నడకగాయుండాలి. అక్కడే ఈ రోజు సంఘము ఓడిపోవుచున్నది; ఆ నడకలోనే నీ యొక్క సొంతప్రవర్తన ఎవరినో స్వస్థపడ కుండా దారిలో నుండి ఎవరినో తన్నివేయుచున్నదని నీకు తెలుసా? నీ యొక్క దుష్ప్రవర్తన, విశ్వాసులు ఒప్పుకొనని పాపములవలన ఈ సంఘము ఘోరముగా తప్పిపోవుటకు కారణముగా యున్నది? మరియు తీర్పు దినమున, దానిలో ప్రతి దానికి నీవు భాధ్యుడవై యున్నావు. ఓ, నీవంటావు, “ఇప్పుడు ఒక్కనిమిషము ఆగండి, బ్రైన్హాం సోదరుడా”. సరే, అది సత్యమైయున్నది. దానిని ఆలోచించు. (13)

నేను ఎన్నో సంవత్సరముల నుండి భోదించుచున్నాను, మరియు వృద్ధుడనగు చున్నాను. ఒక వృద్ధ సైనిక భోధకుడను, ఎన్నో గొప్ప యుద్ధములను కలిగియున్నాను. బహుశా నాకు గాయము లైయున్నవి. యుద్ధములను బట్టి లోపల ఎంతో కోసి వేయబడి యుంది. ఏలయనగా, ప్రభువు నాకిచ్చిన నా వంతుయైయున్నది, అది చిన్న పిల్లలను ముద్దు పెట్టుకొనుట కాదు, యవ్వనులకు పెళ్ళిళ్ళు చేయుటకాదు, వృద్ధులకు సమాధి చేయుటకాదు. కాని అది ఏమనగా ‘అన్యత్వమునకు, దయ్యములకు (దయ్యపు శాస్త్రము), చీకటిశక్తుల యొక్క అగ్ని భాణములకు వ్యతిరేకముగా, శత్రువు ఓడిపోవు వరకు రెండంచులు గల ఖడ్గముతో పోరాడుటయే. అనేక సార్లు ఎంతో లోతుగా నేను కోసియున్నాను. (14)

Reference:

[1] "The Greatest Battle Ever Fought" (62-0311), par 52-55,60-63, 326-349, 297, 64-81, 91-95, 104-108

[2] "God Hiding Himeself In Simplicity" (63-0412E), Par 70-73

[3] "He Cares, Do you Care" (63-0721), par.95

[4] "Influence" (64-0315), par.35

[5] "Calling Jesus On the Scence" (64-0319), par. II

[6] "Jehovah Jireh 2" (64-0403), par.270

[7] "The Identified Masterpiece of God" (64-1205), par. 128

[8] "Christianity Versus Idolatry" (61-1217), par. 200

[9] "Does God Ever Change His Mind About His Word" (65-0418E), par.14

[10] "Putting On The Whole Armour Of God" (62-0607).par E-73

[11] "To Take On the Whole Armour Of God" (59-0628M), par.8

[12] "A Deceived Church, By The World" (59-0628M), par.8

[13] "Adoption Part 1" (60-0515E), par 53-54.

[14] "Standing In the Gap" (63-0623M), par.54

Spirituai Building - Stone No. 12 (New 2014) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friedensor. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers. de There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin -521 230. Cell: 96033 51718

(First print January 2016, 1000 Copies)